# ది జీప్

క్రూరమేఘాలు, గాలి వాన. గాలివాన, తుఫాను, వరదలు, బురదలు, నానాబీభత్సంగాను వుంది వాతావరణం ప్రకృతి.

ఏళ్ళు పొంగిపోయేయి, వూళ్ళు మునిగిపోయేయి.

చెట్లు కొట్టుకుపోతున్నాయి, మా తక్కువేమిటని గొడ్లూ కొట్టుకు పోతున్నాయి. పార్టీలో కొల్లలుగా వున్న సభ్యులబలం వలన ఓ గడుసువాడు మహానాయకుడైనట్టు, ఎడతెగని వాన చినుకుల సపోర్ట్‌వలన మామూలు బురద మహాప్రవాహంగా పరుగెడుతూంది.

వాన జోరు తగ్గింది. హెలికాప్టరు ఎగరడానికి సరిపడినంత తగ్గింది. మందగమనంతో దేగలా ఎగరగలదు కాప్టరు. మందం అమందానందంగా వుంటే, కాప్టరులో, కడుపులో బీరు — చల్ల కదలకుండా కూర్చోవచ్చు. కిందిదృశ్యం ఎ.సి. సినీమా చూస్తున్నంత హాయిగానూ తిలకించవచ్చు.

మన పొజిషను పొడిగా వెచ్చగా వున్నప్పుడు అవతలవారి ఇబ్బందులు చూడడానికి హాయిగానే వుంటుందికాబోలు. సినీమాలో లాగ.

మంత్రు లయితే కోప్టరులో ఎగరడానికి బడ్జెట్టు అడ్డు చెప్పదు. మామూలు ఆఫీసర్లకి జీపులే. వారి హోదాని మించిపోయింది కాప్టరు.

ఓ పల్లె మీంచి ఇంకో పల్లెకి అలా అలా యెగిరి పోతున్నారు మంత్రులు. దేగలాటి హెలికాప్టరులో.

కాని వారి కాప్టరు యెక్కడైనా వాలుతే, వాలి భూమ్మీద కాలుమోపుతే అక్కడ ఆఫీసర్లు వారికి సకల మర్యాదలు ఉచితరీతిని ఎటెన్షన్‌లోవుండి ఉచితంగా చెయ్యాలి.

ఫలానా పల్లెలో కాప్టరు వాలుతుందని టెలిఫోనిక్ టూర్ ప్రోగ్రామ్‌లో వుంది.

హడావుడిగాను, హుటాహుటీగాను జీపులో కూర్చునే ఉరకలుతీసి పరుగెడుతున్నారు— ఆఫీసర్లు— రాళ్ళమీంచి గులక రాళ్ళమీంచి, రప్పలమీంచి దిబ్బెలమీంచి లొడలొడలాడుతూ ఒకటే పరుగు.

కాప్టరు భూమిని ఖాతరు చెయ్యదు. జీపు రోడ్లని ఖాతరు చెయ్యదు....

అయినా—

అమ్మ దాని తస్సాదియ్యా,తోకలో ఏరు అడ్డువచ్చింది రోడ్డు రోలరులా.

ఎప్పుడు పారని ఏరు ఇప్పుడు ఎడతెగక పారే ఏరులా వురకలుతీసి పరుగెడుతూంది- గల గల.... బిర బిర.... చుర చుర!

పీకలదాకా వచ్చేసరికి. ఏరు ఒడ్డుకి ఒచ్చేసరికి నాట్ — సో — సడెన్ బ్రేకు పడింది ఆఫీసర్ల జీపుకి! ఫోర్‌వీల్ డ్రైవ్‌కి ఫోర్ బ్రేకులు.

జీపులోంచి కిందికి దిగేరు ఆఫీసర్లు. దిగి కలయచూస్తే, ఏరు దాటేక తగలెడదామన్నా తెప్ప లేదు! ఎలా దాటడం ఏరు ???

ఆఁ! అదుగో! అదుగో హెలికాప్టరు! దేగలా ఎగురుతూంది. గెద్దలా ఎగురుతూంది.రాంబందులా ఎగురు తూంది. రామబంట్లులా తాము సకాలంలో వెళ్ళి సకల మర్యాదలతో కాప్టరుకి స్వాగతం పలకాలి.

వెధవ వరదలు ప్రతియేటా ఆనవాయితీ తప్పకుండా వస్తాయిగాని, ప్రతీయేటా ఆ మంత్రులే రారుగదా? అలా ప్రతి సంవత్సరం రాని మంత్రులకి స్వాగత లోపమా?

పెద్ద ఆఫీసరుకి కొత్తమంత్రి కోర మీసాలు ఊహలో కనిపించగానే "కుటిల జన ధిక్కారము న్సైతునా?" సీను కళ్ళకు కట్టి-

"నో టైమ్, హర్రీయప్!" ఉరిమేడు. మేఘాల ఉరుముకి సపోర్టులాగ.

బిక్కచచ్చిపోయేడు డ్రైవరు. నోరు విప్పినా ఏమీ అనకుండా అలాగే ఆఫీసరు పక్క భయం—డ్యూటీ మిళితంచేసి చూస్తూ.

"నీ మొహంలా వుంది, నా మొహం చూస్తావేంటి?"

"సా....ర్...."

"నీట్లోంచి లాగించీ జీపుని?"

"ఇం—జ—ను—కి—నీరు—త—గి—లి—తే- బం—డి,న—డ—దు—సా—ర్...." వరద భయం ఆఫీసరు భయం ఏకకాలమందు ఆవహించేయి డ్రైవర్ని.

ఎలాగ? మరెలాగ? ఇంకెలాగ?

తాము ఎలాగో ఏ అవస్థలుపడో కాళ్ళతో ఏరుదాటినా, దాటిన తరువాత జీపులో శరవేగం పరుగెట్టకపోతే హెలికాప్టరును ఎలాగ అందుకోడం? కాప్టరును కలియకపోతే తన చాప్టరు సరి! ఉద్యోగం ఊడపీకకపోయినా ఏ శంకరగిరి మన్యాలకో ఉద్వాసన తప్పదు! శంకరా! గిరి (జా) శంకరా!

ఏటి ఇవతలివొడ్డున పల్లెజనం గుమిగూడి జీపుని, ఆఫీసర్లని, వీళ్ళ బంద్రోతుని చోద్యంగా చూస్తున్నారు.

---

## గత సంచికలోని 'ఏ కవిదీ కవితా కంఠం'

### సాహితీ క్విజ్‌కు జవాబులు

1) [బి] కృష్ణశాస్త్రి
2) [డి] ఆరుద్ర
3) [ఎ] ఇస్మాయిల్
4) [డి] కుందుర్తి
5) [బి] వేగుంట
6) [ఎ] పురిపండా
7) [డి] దాశరథి
8) [సి] సి. విజయలక్ష్మి
9) [సి] అన్నమయ్య
10) [డి] మల్లారెడ్డి
11) [బి] కొత్తపల్లి
12) [డి] చెరబండరాజు
13) [బి] సోమసుందర్
14) [డి] రావిశాస్త్రి
15) [ఎ] బైరాగి
16) [సి] 15వ శతాబ్ది కవి- అన్నమయ్య
17) [డి] పురాణం
18) [సి] శ్రీశ్రీ
19) [బి] కరుణశ్రీ.

పెద్ద ఆఫీసర్‌గారు, సర్‌మని వెనక్కి తిరిగి సడెన్‌గా—

"వోయ్ సీల్దార్, మనుషుల్ని బెత్తాయించి జీపుని యెత్తించి అవతలవొడ్డుకి చేర్పించు" ఆర్డరు వేసేడు ఓరల్‌గా.

యమా ఐడియా అనుకున్నాడు సీల్దారు. అందుకే అంత పెద్ద ఆఫీసరయ్యేడు!

వానల పరదల అరాచకత్వం తాత్కాలికంగా మరచి తమ చోద్యం తిలకిస్తూన్న పల్లె ప్రజని ఉద్దేశించి సీల్దార్—

"మీరు ఈ జీపుని పైకెత్తి ఆ వొడ్డుకి చేరుస్తే తలొక గరిటెడు చోడిపిండి అంబలి మీకు ఉచితంగా ఇచ్చే ఏర్పాటుచేస్తాను" ఏమంటారు? అనకుండానే—

జనం జీపువైపు ఆఫీసర్ల వైపు ఉత్సాహంగా చూసేరు — విత్ గ్రేట్ ఎక్స్పెక్టేషన్ ఆఫ్ ది టేస్ట్ ఆఫ్ గంటె జారు చోడిపిండి! హల్వాలా?

చెదిరిపోయిన చీమల పుట్టలా నాలుగు పక్కలా పరుగెట్టేరు.

ఆ పరుగెట్టడం, అమాయక ఆటవికులు ఆంగ్లోసాగ్జన్ తెల్లతుపాకీ దొరలని చూసి పరుగెట్టినట్టా? (ఏదో పుస్తకంలో వున్నట్టు) అని బడా ఆఫీసరు డిస్‌హార్టెన్ అయి సూస్తూండగా....

పల్లెజనం వారి పూరిళ్ళు కూలిపోయిన

నిష్ఫల వెంకటరావు

వాటినుంచి జెమ్మొ జెట్టీల్లాటి రాటలను పెరికి తెస్తూవుండగా—


ఆ సీనునుచూసి హృదయాంతరాళాలలో ఊరంత భయం, పైకి సగం భయం, డవాలా బంట్రోతు మెడలో, ఉరిలో మెరిసే బిళ్ళచూసి సగం ధైర్యం.

రాటలని జనం బుర్ర లెవెల్‌నుంచి పాదం లెవెల్‌కి దించేసరికి ఊరంత ధైర్యం, పెద్ద నిట్టూర్పు వచ్చేయి పెద్దాఫీసరుకి.

ఆఫీసర్ల పక్క చూడనైనా చూడకుండా పల్లెజనం సర్కసు రాటల్లాటి నాలుగు రాటలని జీపుకి నాలుగు పక్కలా వుంచి, రెండు నిలువు, రెండు అడ్డు, ఎలాగో నానా తంటాలుపడి ఆ రాటలని జీపుకి పకడ్బందీగా కట్టేరు.

ఇహ ఆఫీసరు "ఊఁ" అనడమే ఆలస్యం ఈ వొడ్డునున్న జీపు ఆ వొడ్డుకు వెళ్ళిపోతుంది.

మెరుపుల్లో మెరుపు.



గాథావళి :

## పకోడీ పద్యాలు

శ్రీ శే.హనుమంతరావు నాయుడుగారు ఉపాధ్యాయులు. నాటక సమాజాన్ని స్థాపించి నాటక కళకి అంకితమై పోయిన మనిషి. నటుడు కూడా. ప్రకాశం పంతులుగారు, చిలకమర్తిగారు హనుమంతరావు నాయుడుగారి అనుచరులే.

1890వ సంవత్సరం నాటి మాట. ఒక నాడు నాటక సమాజ సభ్యులంతా కలిసి ఇష్టాగోష్ఠి జరుపుతూండగా హనుమంతరావునాయుడుగారు పకోడీలు తెప్పించి అందరికీ పంచిపెట్టారు. పకోడీలు తింటూవుంటే ఎవరో చిలకమర్తివార్ని "మీరు పకోడీల మీద పద్యాలు చెప్పండి. పద్యానికో పకోడీ బహుమానంగా ఇస్తాం" అన్నారట. వెంటనే చిలకమర్తివారు "కవులకి అక్షర లక్షలిచ్చే కాలం గతించింది. పద్యానికో పకోడీ ఇచ్చే దుర్దినాలు వచ్చాయి" అని సమాధానమిచ్చి ఆశువుగా కొన్ని పద్యాలని చెప్పారు. కొన్నింటిని రుచిచూడండి :

"వనితల పలుకులయందున<br>
ననిమిష లోకముననున్న దమృతమటంచున్<br>
జనులనుటె గాని లేదట<br>
కనుగొన నీయందమృతము గలదు పకోడీ!"

"ఆ కమ్మదనము నా రుచి<br>
యా కరకర యా ఘుమఘుమ యా పొంకము లా<br>
రాకలు పోకలు వడుపులు<br>
నీకేదగు నెందులేవు నిజము పకోడీ!"

"ఆ రామానుజుడాగతి<br>
పోరున మూర్ఛిల్ల దెచ్చె ముసు సంజీవిన్<br>
మారుతి యెరుగడుగాక య<br>
య్యారె నినుగొనిన బ్రతుకడటవె పకోడీ!"

—ద్వా. నా. శాస్త్రి

పెద్దాఫీసరుకి మెరుపులాటి ఐడియా తట్టింది.

"ఇంత బరువైన జీపుని మోసేవాళ్ళకి మన నలుగురం ఎక్కువయిపోతామా? పేంట్లు, జోళ్ళు తడుపుకోడం దేనికి? రండి మనవూ జీపులో కూర్చునే ఏరు దాటుదాం!"

పెద్ద అవుతూన్నకొలదీ ఐడియాలన్నీ మెరుపులే కాబోలు. ఆ మెరుపులకే నోబెల్ ప్రైజులు కాబోలు.

"జాయ్ శ్రీమద్రమా రమణ గోయిందో హరి!"

జీపులో ఆఫీసర్లు, జీపుకింద రాటలు, రాటలకింద స్వతంత్రదేశ పౌరులు—పౌరులా?—ఔను పౌరులే. తమ వోటు హక్కుతో ప్రభుత్వాలని ఉద్యోగించే పౌరులు.

వారి భుజాలమీద జీపు గ్రాస్‌వెయిట్‌ని భరిస్తూన్న — రాటలని ఆనించి, పల్లకీలా జీపుని అందులోవున్న ఆఫీసర్లని ఏరు లోంచి, జరజరాపారే ప్రవాహం ఒడుదుడుకులు తట్టుకుంటూ మోస్తున్నారు — తాము నియమించినవారు నియమించిన "సర్వెంట్స్"ని.

ఏరు ఇవతలివొడ్డుకి కాస్త దూరంగా వున్న పల్లెనుంచి ఓ ఇద్దరు వ్యక్తులు, ఆశ్చర్యం నింపుకున్న మొహాలతో జీపు దిశగా వస్తున్నారు. ఆ యిరువురిలో ఒకడు ఎలిమెంటరీస్కూలు టీచరు, ఇంకొకడు కుర్రవిద్యార్థి.

ఆ గురుశిష్యులు ఇంకా ముందుకువచ్చి, ఆగి, ఆ చోద్యాన్ని తిలకిస్తున్నారు—అలనాడు కొంగలు — కర్రకరచిన తాబేలుని మోసుకుపోతూవుంటే—ఆ జనం చూసినట్టు. సిమిలీ అంతవరకే.

జీపు బోనెట్‌పైన, విండ్‌స్క్రీన్‌కిందన ఈ కింద అక్షరాలు కొట్టవచ్చినట్లు, నీలి రంగు మీద తెల్లగా కనిపిస్తున్నాయి.

### ప్రభుత్వ వాహనము

ఆ అక్షరాలు చదివిన కుర్రాడు "ప్రభుత్వ వాహనంఅంటే ఏదిమేస్టారూ?"

"ఆ జీపు."

"జీపుకింద జనం కారా?"

".... .... ...."

